భట్టుమూర్తి

# వసుచరిత్ర



## రామరాజభూషణ కవి

# వసు చరిత్ర

# వసు చరిత్ర

వచన రచన :

**కమలాసనుడు**

**జయంతి పబ్లికేషన్స్**

కారల్‌మార్క్స్ రోడ్, విజయవాడ - 520 002.

# VASU CHARITRA

By :

**KAMALAASANUDU**

**JAYANTHI PUBLICATIONS**

KARL MARX ROAD

VIJAYAWADA - 520 002.

Ph: **0866 - 2577828**

Mobile **: 8978261496**



ó **PUBLISHER**



Edition :

**2013**

Cover Design :

**A. GIRIDHAR**

PRICE **: ₹ 40-00**

D T P :

**SRI SRINIVASA GRAPHICS**

VIJAYAWADA - 521 108.

Ph : 9440397989

Printers :

**NAGENDRA ENTERPRISES**

VIJAYAWADA - 3.

# వసు చరిత్ర

నైమిశారణ్యం ప్రకృతి సౌందర్యంతో విలసిల్లుతూ వుంటుంది. అటువంటి వనంలో ఒకరోజు, శుక శౌనకాది ముని శ్రేష్ఠులు గుమిగూడారు. శుకశౌనకాది మునులు తపస్సంపదతో విరాజిల్లుతూ వుంటారు. వారు పూర్వ చరిత్రను వినాలని కుతూహల పడ్డారు. వారి సమక్షంలో వున్న సూతుని చూచి ఆయనతో ఇలా అన్నారు, 'ఈ మహీతలాన్ని పరిపాలించి పేరు ప్రఖ్యాతులు గడించిన మహారాజు వృత్తాంతాన్ని మాకు వినిపించు.'

సూతుడు చాల ఆనందపడ్డాడు. మహారాజు వృత్తాంతాన్ని తన నోటిమీదిగా మునులకు విన్నవించడం గర్వకారణంగా కనిపించింది. ఆనందంతో, అతిశయంతో ఉప్పొంగిపోయాడు. "అయ్యా! వసువు అనే మహారాజు యీ భూమిని పాలించాడు. అతను దేవేంద్రుని నుండి వరంగా యెన్నో గౌరవ చిహ్నాలను పొందాడు. మిలమిల మెరిసిపోతున్న విమానంలో ఎక్కి తిరుగుతూ వుండేవాడు. అతని దేశానికి ఛేదిదేశం అని పేరు. ఛేది దేశాధిపతి అయిన ఆ వసుమహారాజు కథను మీకు విన్నవించగలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాకు యీ అవకాశాన్ని కల్పించినందుకు మీకు ఎన్నో ధన్యవాదాలు."

సూతుడు వసుచరిత్రను శుకశౌనకాది మునులకు విన్నవించాడు.

★ ★ ★ ★

అధిష్ఠానపురము అనే మహానగరం వుంది. ఆ నగరం ఎన్నో రకాల శోభలతో, వైభవాలతో అలరారుతూ వుంటుంది. ఆ నగరంలోని చెట్లు మనోహరమైన పుష్పాలకు నిలయం. సకల విద్యలకు ఆ నగరం ఆటపట్టు.

ముత్యాల హారాలలా మెరిసిపోతున్న ధాన్యపు రాసులు ఆ నగరంలో ఎక్కడ చూచినా కనిపిస్తాయి. కల్యాణ దీవులన్నిటిలో ఇది మొదటిది. ఆ నగరంలో ఎందరో సుందరస్త్రీలు వున్నారు. వేద సమ్మతమైన హితోక్తులు చెప్పే బ్రాహ్మణోత్తములు ఎందరో వున్నారు. శృంగారము మొదలగు విద్యలకు ఆ నగరం ఆటపట్టు. నాట్యవిద్యలో ప్రవీణులయిన నర్తకులు ఎందరో వున్నారు. ఆకాశాన్ని అంటే మేడలతో ఆ మహానగరం సువర్ణ సంపదలతో నిండి వెలుగొందుతూ వున్నది.

నగరపు దేవిడీపై చెక్కిన నవగ్రహ కాంతులతో కోట దేదీప్యమానంగా వుంటుంది. ఈ రత్నాల కాంతులు ఆకాశం అంతటా ఆవరించి నిండిపోతూ వుంటాయి. ఈ కాంతులవల్ల రోదసిలో యెంతమాత్రం విరామం లేకుండా వుంది. సూర్యుడు యీ కాంతులను దాటి ఆకాశగమనం సుగమంగా చేయలేకపోతున్నాడు. సూర్యుడు కోట సందులగుండా అతి కష్టంమీద ప్రయాణం చేయగలుగుతున్నాడు.

ఆ నగరం చుట్టూ వున్న కందకాలు భూమిలో చాల లోతువరకు దిగబడి వున్నాయి. పాతాళలోకం వరకు కందకాలు త్రవ్వడంవల్ల – పాతాళం అంతా నీటితో నిండిపోయింది. అక్కడవున్న పాములకు నివాసం కరువయిపోయింది. పాములు నీటిపై తేలియాడుతూ పోయేశక్తిని సంపాదించుకోవలసి వచ్చింది.

ఆ నగరంలోని బ్రాహ్మణోత్తములు సకల విద్యలలోను ఆరితేరినవారు, నేర్పరులు. పండితులకు కూడా గురువులుగా వుండటానికి అర్హులు. వారు పుణ్యకార్యాలు ఆచరిస్తూ వుంటారు. సదా యజ్ఞము ఆచరించడంలో అనురక్తులుగా వుంటారు. దేవతా మహిమలు వారిలో నిండి ఉంటాయి. వారందరూ భూదేవతలుగా అలరారుతున్నారు. దేవతల శక్తులను తమలో నింపుకొని వున్నారు.

చంద్రునికి పగలు కాంతి వుండదు. కాని యీ నగరంలోని రాజులు పగలు కూడా కాంతివంతులై వుంటారు. మేఘాలు వర్షించిన తరువాత వెల తెలపోతూ వుంటాయి. కాని యీ రాజులు శరవృష్టి కురిపించిన తరువాత కూడా తెల్లముఖం వేయకుండా శూరత్వాన్ని ప్రదర్శిస్తూనే వుంటారు. ఈ రాజులు కుబేరుని యాచింపనవసరము లేనంత ధనవంతులు. యుద్ధంలో వెనుక ముందు చూడవలసిన అవసరం వీరికి యేమీ లేదు. యుద్ధంలో శత్రువును బీభత్సుడిని చేస్తారు. యుద్ధగతులన్నీ వారికి క్షుణ్ణంగా తెలుసును. ఏమరుపాటున కూడా వీరు కత్తి లేకుండా కనిపించరు. నీతి నియమాలు వీరికి చెప్పనవసరం లేదు. ఋజువర్తనులు. వారి నడవడిలో వేలెత్తి చూపదగినది యేమీ వుండదు. ఈ విధంగా ప్రతిభ వైవిధ్యాలతో ఆ నగర రాజులు వెలుగొందుతున్నారు.

కుబేరుడు ధనానికి అధిపతి, అయినా, తన స్నేహితుడు అయిన శివుడు యాచన వృత్తి అవలంబిస్తే వారించలేకపోయినాడు కుబేరుడు. కాని ఆ నగర వైశ్యులు అటువంటి వారు కాదు. మిత్రునకు తమ సువర్ణ సంపద నుండి ప్రసరించే కాంతిని సమకూర్చుతున్నారు వైశ్యులు. మేఘాలవల్ల సూర్యునకు యెటువంటి అవరోధము రాకుండా, తమ భవనాలపైన టెక్కెములు ఎత్తారు.

ఆ నగరంలోని రైతులు ధాన్యపు రాసులను భద్రపరుస్తారు. ఈ రాసులపై చంద్రుని అమృతధారలు కురిసి మొలకలు యెత్తుతున్నాయి! ఈ ధాన్యపురాసులు చంద్రమండలం వరకు ఆవరించి వున్నాయి. చంద్రమండలం లోని లేళ్ళు ఈ మొలకలను తినడానికి ముందుకు వస్తున్నాయి. అయితే ఆకాశగంగలో విహరిస్తున్న తుమ్మెదలు లేళ్ళను తరుముతున్నాయి.

ఆ నగరములోని యేనుగులు చాల సామర్థ్యం కలవి. శత్రురాజులను తరిమి కొట్టడంలో దిట్టలు. అవి నడుస్తూ వుంటే, చెవుల కదలికకు యేర్పడే గాలి మేఘాలను చెల్లాచెదురు చేస్తూ వుంటుంది.

ఆ నగరంలోని గుర్రాలు తాము సూర్యుని గుర్రాల కంటె గొప్పవని భావిస్తాయి. విష్ణుమూర్తిని సైతం ధిక్కరించే ధోరణిలో వుంటాయి.

ఆ నగరంలోని రహదారులు బంగారుతో నిర్మించినట్లు వుంటాయి. రథాలు, యితర వాహనాలు యీ రహదారుల మీదుగా వెళ్ళినప్పుడు, బంగారు ధూళి పైకి యెగురుతుంది. ఆ బంగారుధూళి పైకి యెగిరి ఆకాశగంగలో కలుస్తుంది. ఆకాశగంగలో బంగారు తామరపూవులు పుట్టడానికి యీ ధూళే కారణం అయి వుంటుంది.

ఆ నగరంలో నాట్యశాల వున్నది. ఈ నాట్యాలయంలో నుండి వినిపించే మద్దెల మోతలను నెమళ్ళు ఉరుములనుకొని భ్రమించి, నాట్యం చేయ నారంభిస్తాయి. నాట్యకత్తెల కంటిముందుగా మిన్నగా నెమళ్ళు నాట్యం చేస్తూ వుంటాయి.

చంద్రకాంతమణులతో నిర్మించిన మేడలమీద ఆ నగర స్త్రీలు నాట్యంచేస్తూ వుంటారు. ఈ వైభవం చూడడానికి దేవలోకం నుండి కొందరు స్త్రీలు వస్తూ వుంటారు. దేవలోకపు స్త్రీలు తమను ఇతరులు గుర్తించకుండా వుండే నిమిత్తం మేడలమీద చిత్తరువులలో సక్యం అయిపోయారు. స్త్రీల చానామృత ప్రసరణంలో యీ చిత్తరువులు అందువల్లనే సజీవంగా ద్యోతకం అవుతున్నాయి.

నగర ద్వారములపైన బంగారు కలశాలు వున్నాయి. ఈ కలశాలు ఆకాశగంగ సంబంధమయిన తామరపూవులు అని భ్రమించగలిగేటట్లుగా వున్నాయి. ఈ భ్రమతో నగరంలోని ఏనుగులు వీనిని ధ్వంసం చేయడానికి పైకి వస్తాయేమోనని! గోపురాలమీద సింహాలను కూడా కూర్చోబెట్టారు. గోపురాలమీద సింహ ప్రతిమలు భీకరంగా వెఱవు బొమ్మలలాగ స్థాపితమై వున్నాయి.

ఆ నగరంలోని స్త్రీలకు మేఘాలవంటి నల్లటి కురులు వున్నాయి. వారి ముఖములు చంద్రబింబంవలె మనోహరంగా వుంటాయి. వారి సోగకన్నులు కలువరేకులలాగ వుంటాయి. వారి పెదవులు మంకెనపూవులాగ వుంటాయి. వారి స్తనములు బంగారు కొండలలాగ వుంటాయి. వారి నాభి సరోవరంవలె లోతుగా వుంటుంది. వారి తొడలు ఏనుగు తొండములతో పోల్చడానికి అనువుగా వుంటాయి. వారి పాదాలు తామర పువ్వుల లాగ మృదువుగా ఉంటాయి.

ఆ నగర ఉద్యానవనాల తావి స్వర్గం వరకు పాకింది. స్వర్గంలోని దేవతలు యీ సువాసనలకు మెచ్చరు. ఆ చెట్ల పిలకలను తెచ్చుకొని స్వర్గంలో నాటుకున్నారు కూడా. ఆకాశగంగ నుండి స్వచ్ఛమైన జలం సరఫరా అవడంవల్ల యీ చెట్లు సమృద్ధిగా పెరిగాయి. అయినా, భూలోకంలోని చెట్ల సమగ్ర సౌందర్యాన్ని మించలేకపోయినాయి.

ఆ నగరంలోని పుష్పలావికలు, పురుషుల సరసోక్తులకు రకరకాలుగా సమాధానాలు చెప్పి సంతోషింపచేస్తూ వుంటారు. పురుషుల సరసోక్తులు చాల విచిత్రంగా ఉంటాయి. పొన్నపువ్వును "అమ్మజూపకుండా అట్లా ఒడిలో దాచుకున్నావేం!" అంటాడు ఒకడు. పుష్పలావిక నాభి అతడికి పొన్నపువ్వులా కనిపిస్తోంది! "ఈ పువ్వు విదేశం నుండి వచ్చింది గదా – ఆ మాత్రం దాచుకోవద్దా!" అంటుంది పుష్పలావిక.

ఇంకొక సరసుడు "నల్లకలువ నాభిలో దాచిపెట్టేవేమిటి!" అంటాడు లావిక నడుమును ఉద్దేశించి. "ఆకాశగంగ దగ్గర మాత్రమే దొరుకుతుంది కనుక అలా దాచాను" అంటుంది ఆ వయసుకత్తె.

మరొక పురుషుడు "తామర మొగ్గలను మూసివేశావేమిటి, పిల్లా!" అంటాడు తామర మొగ్గలవంటి చనుమొనలను దృష్టిలో ఉంచుకొని. ఈ ప్రశ్నకు పుష్పలావిక చమత్కారంగా "ఇవి మానస సరోభూమిలోని నిక్షేపాలు గదా! ఈ మాత్రం దాచవద్దా" అని అంటుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1894**

* * *